

ఎట్టకేలకు..

రెండు నెలలు ఆలస్యంగా చేపపిల్లల పంపిణీ



మరిపెడ మండలం చిల్లంచెర్ల చెరువులో చేపపిల్లలను వదులుతున్న ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, ఎంపీ బలరాంనాయక్

- అయినా లాభదాయకమేనని అభిప్రాయాలు
- జిల్లాలో 1,229 చెరువుల్లో 2.10కోట్ల చేపపిల్లలు
- చెరువులన్నీ ఒకే వ్యక్తి చేతిలో..
- అతిభారీ వర్షాలతో కొన్నిచెరువులు తెగి కొట్టుకుపోయిన చేపపిల్లలు

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు 7: జిల్లాలో ఎట్టకేలకు ఉచిత చేపపిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టారు. మరిపెడ మండలం చిల్లంచెర్ల గ్రామంలోని రామలింగప్ప చెరువులో ఈనెల 4న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్, ఎంపీ పోరిక బలరాంనాయక్‌లు చేపపిల్లలను వదిలి పథకాన్ని ప్రారంభించారు. ఈ ఉచిత చేపపిల్లలు వేయడం గత ఏడాదితో పోల్చిచూస్తే రెండు నెలల ఆలస్యమైంది. ఖరీఫ్‌లో చెరువులు నిండుకుని ఆగస్టు నెలలో చేపపిల్లలు వేయాల్సి ఉండగా, టెండర్ల ప్రక్రియ ఆలస్యం కావడంతో పంపిణీ ఆలస్యంగానే ప్రారంభమైంది.

ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..

మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం ఉచితంగా చేపపిల్లల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ ఉచిత చేపపిల్లల పథకం ఉంటుందా.. అనేది సందిగ్ధంలో పడింది. అయితే గత జూలై రెండో వారంలో ప్రభుత్వం చేపపిల్లల పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాంతో మత్స్యశాఖ జూలై మూడో వారంలో టెండర్లు పిలిచింది.

2.10కోట్ల చేపపిల్లల పంపిణీ

ముందుగా 4కోట్లకు పైగా చేపపిల్లలను పంపిణీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినప్పటికి 2.10కోట్ల చేపపిల్లల పంపిణీకి ఆమోదం లభించింది. 945 చెరువుల్లో 35-40 మిల్లీమీటర్ల సైజు గల 100.601 లక్షల చేపపిల్లలు, 284 చెరువుల్లో 80-100 మిల్లీమీటర్ల సైజు గల 110.240 లక్షల చేపపిల్లలకు టెండర్లు పిలిచారు. బొత్సలు, రవ్వలు, బంగారుతీగ, పులస వంటి రకాలను చెరువుల్లోకి వదులుతారు. ఈసారి రొయ్యల పంపిణీ లేదు. నవంబరు నెల చివరి వరకు చేపపిల్లలను చెరువుల్లో వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. చేపపిల్లల పంపిణీకి బదులుగా నగదును అందించాలని మత్స్యకారుల డిమాండ్ ఉంది. జిల్లాలో 189 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలో 14,304 మంది మత్స్యకారులు, 12 మహిళా సంఘాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉచిత చేపపిల్లల పంపిణీ పథకంపై ఆధారపడి జీవిస్తున్నారు. గతేడాది చేపపిల్లలు వేయడం వల్ల 19,806 టన్నుల ఉత్పత్తి రావడం జరిగింది.

ఆలస్యంతో కొంత లాభమే..

జిల్లాలో కొద్దిరోజుల క్రితం అతి భారీ వర్షాలు కురియడంతో 130 చెరువులు, కుంటలు తెగిపోయి నీళ్లు ఖాళీ అయ్యాయి. గతంలో మత్స్యకారులు పోసుకున్న చేపపిల్లలు వరదలకు కొట్టుకుపోయి భారీగానే నష్టపోయారు. అయితే చేపపిల్లలు పోయక పోవడం వల్ల కొంత ఆలస్యమైనా.. ఇప్పుడు వాటిని చెరువుల్లో వదలడం వల్ల లాభదాయకంగానే ఉంటుందని అంటున్నారు. నీరు లేని చెరువుల్లో చేపపిల్లలను వేయడాన్ని నిలిపివేసి నీరున్న చెరువుల్లోనే చేపపిల్లలను వదలనున్నారు.

ఒకే కాంట్రాక్టర్ చేతిలో చేపపిల్లలు

ఈసారి చేపపిల్లల పంపిణీలో ఆంధ్రాకు చెందిన కాంట్రాక్టర్లు పాల్గొనలేదని తెలుస్తోంది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఒకే కాంట్రాక్టర్ చేపపిల్లల పంపిణీకి కాంట్రాక్ట్ దక్కింది. నేలకొండపల్లిలోని చేపల ఫౌంహౌస్ నుంచే జిల్లాకు చేపపిల్లలు పంపిణీ అవుతాయి. ఒకే కాంట్రాక్టర్‌కు దక్కడం వల్ల సరైన సమయంలో సక్రమంగా చేపపిల్లలు సరఫరా చేస్తారా..లేదా అనేది వేచి చూడాల్సిందే.

రెండు నెలల్లో పూర్తి చేస్తాం..

- బానోత్ వీరన్న, జిల్లా మత్స్యశాఖ అధికారి

జిల్లాలోని 1,229 చెరువుల్లో 2.10కోట్ల చేపపిల్లలను వదలడం జరుగుతుంది. రెండు నెలల కాలంలోనే చేపపిల్లలను ఆయా చెరువుల్లో వేసేలా చర్యలు తీసుకుంటున్నాం. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో, ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని వారి చేతుల మీదుగా చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తాం.

మహిళలను గౌరవించాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



మాట్లాడుతున్న మంత్రి సీతక్క

మరిపెడ, అక్టోబరు 7: ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించి గౌరమ్మ ప్రతిష్ఠను పెంచాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఇటీవల మృతి చెందిన నూకల నరేశ్‌రెడ్డి కుటుంబ సభ్యులను సోమవారం మంత్రి పరామర్శించడానికి వెళ్తూ కొద్దిసేపు మరిపెడలోని విశ్రాంతి భవనంలో ఆగారు. సీతక్కకు స్థానిక కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రమంతా బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీపాల్‌రెడ్డి, గంధసిరి అంబరీశ, పి.రాంలాల్, కొంపెల్లి సురేందర్, భిక్షపతి, గుండగాని వేణు, ఎం.నరేశ్‌రెడ్డి, రవికాంత్, కారంపూడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పది నెలల్లో ప్రజలకేం చేశారు?

- రైతుబంధు, పెంచిన పింఛన్లు ఎప్పుడిస్తారు
- ప్రభుత్వంపై ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

కురవి, అక్టోబరు 7: కాంగ్రెస్ సర్కార్ అధికారం చేపట్టి 10 నెలలు కావొస్తుందని, ఈ కాలంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజలకు ఏం చేశారో చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నారు. కురవి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం చేసిన రుణమాఫీ 50 శాతం రైతులకు అమలు కాలేదని అన్నారు. కాలం గడుస్తున్నా.. రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెంచుతామన్న ఆసరా పింఛన్లు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. 18ఏళ్లు నిండిన మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు. బతుకమ్మ పండగకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాసిరకంగా ఉన్నాయని విమర్శలు చేశారని, ఇప్పుడు మీరు మంచి చీరలు ఎందుకివ్వడం లేదని ఎద్దేవా చేశారు. మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో వచ్చిన ట్రోలింగ్‌లను అందరం ఖండించామని, కానీ కొండా సురేఖ అక్కినేని కుటుంబంపై విమర్శలు చేస్తే, కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై నోరు జారితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో 13 హామీలు ఉన్నాయని, అవన్నీ అమలు చేసేంత వరకు పోరాడుతామని తెలిపారు. తొలుత కురవి వీరభద్రస్వామి దేవాలయాన్ని సత్యవతిరాథోడ్ సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఐలు నరహరి, జి.సూరయ్య, బోడ శ్రీను, నెహ్రూనాయక్, బానోత్ వీరన్న, కిషన్, జీవన్, వినోద్, భద్రు పాల్గొన్నారు.

మార్కెట్ పాలక మండలి బాధ్యతల స్వీకరణ



కేసముద్రం మార్కెట్‌లో బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ గంట సంజీవరెడ్డి, పాలక మండలి సభ్యులు

కేసముద్రం, అక్టోబరు 7: కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పాలక మండలి సభ్యులు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు నూతన చైర్మన్‌తో రిజిస్టరులో సంతకం చేయించి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ మానుకోట, డోర్నకల్ ఎమ్మెల్యేలు భూక్య మురళీనాయక్, రామచంద్రునాయక్, ఎంపీ బలరాంనాయక్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, స్థానిక నాయకుల సహకారంతో మార్కెట్‌ను అభివృద్ధి చేసి, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలయ్య, సభ్యులు సంకెపల్లి నారాయణరెడ్డి, చింతకుంట్ల యాదగిరి, మహ్మద్ అయూబ్, గోపి మధుసూదన్, ఆవుల శ్రీనివాస్, కాకి విజయ, కొట్టం రాము, గుగులోత్ వీరన్న, చిదురాల వసంతరావు, వోలం రమేష్‌లు బాధ్యతలు స్వీకరించారు.

భీమునిపాదంలో పర్యాటకుల సందడి



భీమునిపాదం జలపాతం వద్ద యువకుల కేరింతలు

గూడూరు, అక్టోబరు 7: గూడూరు మండలం సీతానగరం శివారు కొమ్ములవంచ సమీప అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం జలసవ్వడిగా మారింది. సోమవారం ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి భీమునిపాదం జలపాతానికి నీటి తాకిడి పెరిగి 70ఫీట్ల ఎత్తు నుంచి వాటర్ ఫాల్స్ జాలువారుతున్నాయి. దీంతో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి వచ్చిన పర్యాటకులు భీమునిపాదంలో వాటర్ ఫాల్స్ కింద తడుస్తూ కేరింతలు కొట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గూడూరు రేంజ్ అధికారి సురేష్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

ముదిరిన 'చెత్త' పంచాయితీ

- వాహనాలను అడ్డుకోకుండా తండావాసుల అరెస్టు
- పోలీసు ఎస్కార్టుతో డంపింగ్ యార్డుకు వాహనాలు
- తొర్రూరు మునిసిపాలిటీలో ఘటన



పోలీసు బందోబస్తుతో చెత్తను తరలిస్తున్న మునిసిపల్ సిబ్బంది



అరెస్టయిన తండావాసులు

తొర్రూరు, అక్టోబరు 7: మునిసిపాలిటీ చెత్త తరలింపులో తండావాసులతో మునిసిపల్ అధికారులకు పంచాయితీ తీవ్ర స్థాయికి చేరుకుంది. ఈ సంఘటన సోమవారం పట్టణంలో జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం... తొర్రూరు మునిసిపాలిటీ చెత్త తరలింపు కోసం సంగడి బోడు వద్ద ప్రభుత్వ స్థలంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేశారు. దుర్వాసనతో శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నామని పక్కనే ఉన్న హచ్చుతండా వాసులు గతంలో అధికారులు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో 8నెలల క్రితం చెత్త తరలింపును నిలిపివేశారు. పట్టణ శివారులోని పాడుబడిన బావులు, ఇతర స్థలాల్లోకి చెత్తను మునిసిపల్ అధికారులు తరలించారు. పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో 20 రోజులుగా అంగడి స్థలానికి చెత్తను తరలిస్తున్నారు. చుట్టుపక్కల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సోమవారం పోలీసుల సహాయంతో తిరిగి డంపింగ్ యార్డుకు చెత్తను తరలించారు. తండావాసులు అడ్డుకుంటారని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తే తాము ఆత్మహత్య చేసుకుంటామని వారు హెచ్చరిస్తున్నారు. గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని, సంబంధిత మునిసిపల్ అధికారులు, పాలకవర్గం నిర్లక్ష్యం వల్లే చెత్త తరలింపునకు ఏర్పాట్లు చేయలేదని తండావాసులు ఆరోపించారు. ఈ విషయంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన మునిసిపల్ అధికారులపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. చెత్త తరలింపునకు ఎస్కార్టు వాహనాలు ఏర్పాటు చేయడంతో ఏం జరుగుతుందోనని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత మునిసిపల్ ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

పండగ పూట పస్తులుండాలా?

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉపేందర్
- కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయతీ సిబ్బంది ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నేతలు, జీపీ సిబ్బంది

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 7: సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు గ్రామ పంచాయతీల్లో పనిచేసే సిబ్బంది వేతనాలు రాక పస్తులు ఉండలా.. అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రశ్నించారు. మహబూబాబాద్ కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ అనుబంధ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 1,700 మంది సిబ్బంది కుటుంబాలకు వేతనాల విడుదలలో జరిగిన తప్పిదాన్ని సవరించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. పెండింగ్ వేతనాలను విడుదల చేసి, ఎంపీడబ్ల్యూ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జీపీ సిబ్బందికి వేతనాలు అందాయని, కేవలం మానుకోట జిల్లాకు వేతనాలు రాకపోవడం అధికారుల తప్పిదమేనన్నారు. మహబూబాబాద్ జిల్లాకు రావాల్సిన వేతనాలు గత నెల 19న మహబూబ్‌నగర్ జిల్లాలో జమ చేశారని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికి నేటికి సరిచేయకపోవడం బాధాకరమన్నారు. అనంతరం డీపీవో హరిప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి, ధర్మారపు సుధాకర్, మెయినుద్దీన్, ఎల్లయ్య లతీఫ్, ఉపేంద్రాచారి, జానీ, కుమారస్వామి, దస్తగిరి, చంద్రకళ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో బాలుడి మృతి



రుషి (ఫైల్)

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 7: ఓ బాలుడు పాముకాటుకు గురై మృతి చెందాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు పత్తిపాక కాలనీలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం... పట్టణంలోని పత్తిపాక కాలనీకి చెందిన కొంగర కుమార్-రేఖ దంపతుల కుమారుడు రుషి(14) ఈ నెల 6న రాత్రి ఇంట్లో మంచంపై నిద్రిస్తున్నాడు. ఈక్రమంలో అప్పటికే మంచంపై ఉన్న పాము రుషిని కాటువేసినట్లు పేర్కొన్నారు. గమనించిన కుటుంబ సభ్యులు బాలుడిని వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్న సోమవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు తెలిపారు. రుషి జిల్లా కేంద్రంలోని కంకరబోడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుచున్నాడు. రుషి మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

రేపటి కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో బుధవారం నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందించే నియామక పత్రాల కార్యక్రమానికి జిల్లా నుంచి వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులకు సూచించారు. మహబూబాబాద్ కలెక్టరేట్‌లో సోమవారం నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థుల తరలింపుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన 376 మంది నూతన ఉపాధ్యాయులకు బుధవారం నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని చెప్పారు. అందుకు అభ్యర్థులు ఒక రోజు ముందస్తుగా జిల్లా కేంద్రానికి వచ్చే విధంగా చూడాలన్నారు. వారిని హైదరాబాద్ ఎల్బీ స్టేడియంకు చేరవేయడానికి 8 ప్రత్యేక బస్సులను కేటాయించడంతో పాటు అల్పాహారం, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి బస్సులో ఒక పోలీస్, రెవెన్యూ వైద్య సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణకై లైజన్ అధికారులను నియమించాలన్నారు. జిల్లా నుంచి బయలుదేరిన బస్సుల ట్రాకింగ్ ప్రక్రియ మొత్తాన్ని చూసుకోవాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్‌కు సూచించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, జిల్లా అధికారులు నర్మద, హరిప్రసాద్, సైదా, డాక్టర్ మురళీధర్, రాజేశ్వర్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

మహబూబాబాద్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం గ్రీవెన్స్‌సెల్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వారి వద్ద నుంచి 74దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. దరఖాస్తులను పెండింగ్ పెట్టవద్దని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్, అధికారులు నర్మద, వెంకటేశ్వర్లు, జి.మరియన్న, నర్సింహమూర్తి, సురేష్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు



నెల్లికుదురులో సభ్యత్వ నమోదు చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

నెల్లికుదురు, అక్టోబరు 7: బీజేపీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 28వేల సభ్యత్వాలు నమోదయ్యాయని, ఈనెల 15 వరకు సభత్వ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరద బాధితులకు తూతూ మంత్రంగా పరిహారం చెల్లించి చేతులు దులుపుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వద్ది భవానిప్రసాద్, లక్ష్మణ్‌నాయక్, రాంబాబు, నల్లాని పాపరావు, కస్తూరి శంకర్, కుక్కల ఐలయ్య, రాస యాకిరెడ్డి, రామచంద్రు రమేష్ పాల్గొన్నారు.

అట్టహాసంగా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ప్రారంభం

- పోటీలను ప్రారంభించిన స్పోర్ట్స్ ఓఎస్డీ రవీందర్ రెడ్డి
- కొత్త క్రీడా పాలసీ తెచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని వెల్లడి



లాంగ్‌జంప్‌లో పాల్గొన్న క్రీడాకారిణి

7 లో..

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,11.30,1.10,1.30,4.20,5.15,7.30,10.20,10.40 4DX: 2.20,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.05,10.20,12.25,12.50,3.50,4.10,6.50,7.10,10.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,11.15,2.50,6.25,7.25,10.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,10.05,12.35,1.00,1.40,3.30,4.10,7.05,7.25,7.45,10.40,11.00,11.20 4DX: 9.50,7.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.35,12.15,3.50,7.25,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.30,10.20,1.05,4.25,4.45,7.10,7.25,10.40,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 9.45,10.15,12.45,1.20,4.10,4.55,7.10,7.35,10.45,11.10
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 9.25,12.40,1.00,4.15,7.05,10.40,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.35,1.10,2.25,3.25,4.30,7.00,7.25,11.00 4DX: 9.40,10.00
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.10,12.45,7.15,7.25,4.35,10.40,11.00
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,10.40
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,12.15,1.40,3.50,4.20,7.45,10.35,11.20
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,11.00
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,11.55,2.50,3.30,6.25,7.05,10.00,10.40
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.45,11.45,2.20,5.55,6.55,9.30
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.45,11.15,12.15,2.20,2.50,3.50,5.55,6.25,7.25,9.30,10.00,11.00
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.15,12.05,2.50,3.40,6.25,7.15,10.00,10.50
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.55,11.45,2.20,3.20,5.55,6.55,9.30,10.30
మంజీరా మాల్ - కూకట్‌పల్లి 9.30,12.45,1.15,4.10,7.35,11.00,11.20
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,9.30,12.55,4.20,7.45,10.35,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,12.45,4.10,7.35,11.00
సుధా - శాలిబండ 9.50,1.05,4.30,7.55,11.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,10.00,12.45,1.15,4.50,7.35,7.55,11.00,11.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 9.45,12.30,3.45,7.10,7.25,10.40
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.05,1.25,4.30,7.00,7.30,10.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,1.25,4.25,7.10,10.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.05,1.25,4.00,4.30,7.30,10.45
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.00,4.15,7.30,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.00,4.15,7.30,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.05,1.25,4.30,7.30,10.45
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.30,1.00,4.10,7.00,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సినీటౌన్ - మియాపూర్ 10.00,12.00,3.30,7.00,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,12.30,2.30,6.00,9.30,10.30
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.20,12.45,4.10,7.35,11.00
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.30,12.15,3.30,6.45,10.00
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 8.00,9.00,11.00,12.00,3.30,6.45,10.00
స్కై మాల్ - సనత్‌నగర్ 10.00,1.00,4.30,7.00,10.30
టివోలి - సికింద్రాబాద్ 9.00,12.20,3.50,7.20,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,4.00,7.25,9.20,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.15,6.15,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,11.00,12.00,1.00,3.30,4.30,6.00,7.00,8.00,9.30,10.30,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.05,1.15,1.25,4.30,7.30,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 9.00,10.10,10.15,12.30,1.35,4.10,4.25,7.10,7.30,7.45,10.35,10.55,11.15

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,11.30,2.15,6.00,9.45
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.15,9.45
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.15,9.45
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ 11.00,2.30,6.00,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.45,6.30,10.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,11.05,2.45,2.50,6.30,6.35,10.10,10.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.30,6.00,9.30
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 10.45,2.00,5.45,9.15
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.30
సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.15,6.00,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 10.45,2.30,6.15,10.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.15
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.20,6.00,9.20
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.30,6.00,9.30
విమల్ 70 ఎ/సి - బాలానగర్ 11.20,3.00,6.40,10.20
శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.20,3.00,6.40,10.20
మెట్రో 70 ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిపూజా 70 - సూరారం 11.15,2.45,6.00,9.15
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.30
శ్రీ కృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 10.45,2.15,5.45,9.15
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 10.45,2.15,6.00,9.45
రాఘవేంద్ర 70 - బీబీనగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30

హిందీ వర్షన్

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 6.30,10.15
రామకృష్ణ 70 - ఆబిడ్స్ 11.15,2.30,6.00,9.15
సెన్సేషన్ సస్పెన్స్ 70 - ఖైరతాబాద్ 3.00pm
సాయిరాజ - ముషీరాబాద్ 11.00,2.30,6.00,9.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.20pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.40,6.10
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 3.20,10.30
సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్ 9.45,1.00,4.25,7.50,11.15
సుధా - శాలిబండ 9.45,1.00,4.25,7.50,11.15
మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 4.30pm

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

MASS JATHARA



వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్2 ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
SVC మూర్య క.మం. - మహబూబాబాద్
SVC దేవి 70 - జనగాం
భవాని 70 - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మీ ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్య క.మం. - నెక్కొండ
తిరుమల 70 - పాలకుర్తి
నారాయణ 70 - హసన్‌పర్తి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
మోహన్ ఎ/సి - కె.సముద్రం
జయ డీలక్స్ - పరకాల
భారతీయ - వర్ధన్నపేట్
వెంకటేశ్వర - ఏటూరినగరం

ఖమ్మం
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
రఘు పి.పా - చెర్ల
వాసవి 70 - వైరా
బాలాజీ - దమ్మపేట్
శ్రీదుర్గ 70 - బోనకల్
వెంకటరమణ - తల్లాడ
లక్ష్మీ సినీప్లెక్స్ - కల్లూరు
సాయిబాలాజీ - నేలకొండపల్లి

కరీంనగర్
మమత - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మీ ఎ/సి - కోరుట్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మీ 70ఎంఎం - మెట్‌పల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట

శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
రాజశ్రీ సినిమా - రాయకల్

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
గీత - నిజామాబాద్
PVR వేణు - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
బృందావన్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచుకుంద
సుదర్శన్ - భీంగల్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మీ 70 - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ టాకీస్ - నందిపేట
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస 70 - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస 70 - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరామ - మక్తల్
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
SVC వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస - కడ్తాల్
వనయాంబ - ముక్తిపాడ్

నల్గొండ
SVC నటరాజ్ - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ

శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 - హాలియా
వెంకటేశ్వర - తిరుమలగిరి
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మీ - యాదగిరిగుట్ట
లక్ష్మీ 70ఎంఎం - మాల్
వెంకటరమణ - నేరేడుచర్ల
MRR సాయిరాం - పోచంపల్లి
సత్యనారాయణ - చండూర్
పద్మావతి పి.పా - దామరచర్ల
తారా సినిమా - మోత్కూర్

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జెన్నారం
శ్రీనివాస్ - చెన్నూర్
పిక్చర్‌హౌస్ - అసిఫాబాద్

మెదక్
సినీమ్యాక్స్ 70 - మెదక్
బాలాజీ - సిద్దిపేట
సితార 70 - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
SVC తిరుమల - తాండూరు
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీ భవాని - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ
సాయిబాబా 70 - శంకర్‌పల్లి

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
మీరజ్ సినిమాస్ - రాయచూర్
చంద్రహాస్ - గంగావతి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
శివ 70 ఎ/సి - కొప్పల్
లక్ష్మీ 70ఎంఎం - కర్టగి
లక్ష్మీ పి.పా - దేశాయిక్యాంప్
భరత్ ఎ/సి - దేవదుర్గ్
విజయ్ ఎ/సి - మస్కి
మారుతి ఎ/సి - కుస్టిగి
అపర్ణ 70 - మాన్వి
ఎంపైర్ థియేటర్ - లింగ్‌సూర్

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున - కూకట్‌పల్లి (ఒక రోజు మాత్రమే)
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
తారకరామ ఎ/సి - కాచిగూడ
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
స్కై మాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ 35 ఎ/సి - ఆబిడ్స్
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
సంపూర్ణ 70 - వనస్థలిపురం
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
శ్రీసాయిపూజా 70 - సూరారం
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్

GLOBAL CINEMAS RELEASE

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ/మల్లిఖార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ఎస్2 నోమ - మల్లాపూర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
స్కై మాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
వినోద 70 ఎంఎం - ఖమ్మం
SVC ప్రతిమ - కరీంనగర్
రాజా డీలక్స్ - కరీంనగర్
తిరుమల - మహబూబ్‌నగర్
PVR వేణుమాల్ - నిజామాబాద్
తిరుమల - సూర్యాపేట
శ్రీదేవి 70 - హన్మకొండ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
SVC జెమిని - మంచిర్యాల
SVC మల్టిప్లెక్స్ - గద్వాల్
PVR సినిమాస్ - ఆర్మూరు
మీరజ్ సినిమాస్ - రాయచూర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
స్కై మాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
కృష్ణ క.మం - జనగాం
సాయిరాం - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
దుర్గ 70 - జగిత్యాల
ఎస్ఆర్ శ్రీనివాస - మంథని
శ్రీరామ్ శ్రీనివాస - సుల్తానాబాద్
నటరాజ్ 70 - నిజామాబాద్
గీత - నిజామాబాద్
PVR వేణు - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
బృందావన్ 70 - ఆర్మూర్
ప్రియా 70 - కామారెడ్డి
తిరుమల - మహబూబ్‌నగర్
SVC జెమిని - మంచిర్యాల
SVC మల్టిప్లెక్స్ - గద్వాల్
పరమేశ్వరి - షాద్‌నగర్
హరిహర - జమ్మికుంట
వెంకటరమణ - జడ్చర్ల
భువనేశ్వరి 70 - ఐజా
సీతారామ 70 - ఇల్లందు
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
తిరుమల - సూర్యాపేట
మీరజ్ సినిమాస్ - రాయచూర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10am
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.35am
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 4.35pm
INOX నెక్లెస్ సత్వ - కావాడిగూడ 9.45pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 1.10pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.20am
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

PVR ఎస్2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
PVR వేణుమాల్ - నిజామాబాద్
పివిఎస్ 70 - నల్గొండ
GHR కాంప్లెక్స్ - కోదాడ
PVR సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
సాయికృష్ణ - కరీంనగర్
తిరుమల - మహబూబ్‌నగర్
అలంకార్ - సూర్యాపేట్
దుర్గ క.మం - జగిత్యాల
సాయికృష్ణ - మెట్‌పల్లి
ముకుంద్ - మహబూబాబాద్
మహేశ్వరి కాంప్లెక్స్ - నారాయణపేట్
నేషనల్ థియేటర్ - కల్వకుర్తి
శ్రీదేవి 70 - కొత్తకోట
శ్రీరమణ 35 - నాగర్‌కర్నూల్
భువనేశ్వరి 70 - ఐజా
పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి

BGM STUDIO RELEASE

వంద కొట్టు.. పొట్టేలు పట్టు

అప్పల్‌రావుపేటలో దసరా లక్కీ ధమాకా



దసరా అంటనే మాంసం, మద్యం ప్రియులకు ఎంతో ప్రియమైన పండుగ. ఇలాంటి సమయంలో విజయదశమి కానుకలంటూ నెక్కొండ మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామంలో పంచుతున్న కరపత్రాలు చర్చనీయాంశమయ్యాయి. రూ.100తో ఇచ్చి కూపన్ తీసుకుని లక్కీడ్రాలో గొర్రెపోతు గెలుచుకోవచ్చని, కానీ 250 కూపన్లు మాత్రమే ఉన్నాయని కొందరు వ్యక్తులు ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడిది సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మొదటి బహుమతి పొట్టేలు కాగా మద్యం, శీతల పానీయాలు, వంట నూనె ప్యాకెట్లు, గోధుమపిండి తదితర పలురకాల వస్తువులు మొత్తం 20 బహుమతులున్నట్టు కరపత్రాల్లో పేర్కొన్నారు. పండుగ ముందు రోజు ఈ నెల 11 న లక్కీడ్రా తీయనున్నట్టు ప్రకటించడంతో అప్పల్‌రావుపేట పరిసర గ్రామాల ప్రజలు కూపన్ల కోసం ఎగబడుతున్నారు.

- నెక్కొండ

ఆరునెలలవుతున్నా.. అందలే..



- బెనిఫిట్స్ కోసం రిటైర్డ్ ఉద్యోగులు ఎదురుచూపు
- ఉమ్మడి జిల్లాలో గత ఆరు నెలల్లో 437 మంది పదవీ విరమణ
- పెన్షన్ మంజూరుతోనే సరిపెడుతున్న సర్కారు
- రూ.30లక్షల నుంచి రూ.70లక్షల వరకు రావలసి ఉన్న బెనిఫిట్స్
- అధికారులు ఫైళ్లు పంపుతున్నా క్లియర్ చేయని ఫైనాన్స్ డిపార్టుమెంట్
- ఆర్థిక ఇబ్బందులతో రిటైర్డ్ ఉద్యోగులు సతమతం

హనుమకొండ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : పదవీ విరమణ పొందిన ఉద్యోగి దంపతులను ఘనంగా సత్కరించి.. వారికి రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్లలో కొన్నింటిని అదే రోజు చెల్లించి దర్జాగా సాగనంపుతారు. ఇది నిన్నటి మాట. ఇప్పుడా పరిస్థితి లేదు. ఆయా ప్రభుత్వ శాఖల్లో రిటైర్ అయిన ఉద్యోగుల దంపతులకు సన్మానాలు చేసి.. ఉత్తి చేతులతో సాగనంపుతున్నారు. అలా ఉమ్మడి జిల్లాలో సుమారు 437మంది రిటైర్డ్ ఉద్యోగులు తాము పదవీవిరమణ చేసి ఆరు నెలలవుతున్నా ప్రయోజనాల నుంచి ఒక్క పైసా కూడా అందక ట్రెజరీ, ఫైనాన్స్ డిపార్టుమెంట్ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఈ ఏడాది మార్చి ఆగస్టు మధ్య కాలంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల దయనీయ పరిస్థితి ఇది. వారికి ఇప్పటి వరకు బెనిఫిట్స్ ఏవీ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రిటైర్మెంట్ కాగానే ఆ వచ్చిన డబ్బుతో తమ కుటుంబ అవసరాలను తీర్చుకోవాలని, పోగా మిగిలిన మొత్తంతో శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలనుకునే వారు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారికి పెన్షన్ మంజూరు చేసి చేతులు దులుపుకొంటోంది. రిటైర్ అయిన ఉద్యోగికి గ్రాట్యుటీ, వేతనం నుంచి నెల నెలా దాచుకున్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) డబ్బు చెల్లించడం లేదు. అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్ (జీఎల్ఐ), కమ్యుటేషన్, సరెండర్ లీవులు తదితర రూపేణా ఇవ్వాల్సింది కూడా ఇప్పటి వరకు చెల్లించలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 4 డీఏల మొత్తం ఉద్యోగులకు బకాయి ఉంది. ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులకు ఎలాగూ ఇవ్వడం లేదు. కనీసం పదవీ విరమణ పొందిన వారికైనా సకాలంలో చెల్లిస్తే అయినా కొంత మేరకైనా వారికి ఉపశమనంగా ఉండేది. అదీ లేదు. కొత్త ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందు వల్ల రిటైర్ అయిన ఉద్యోగులకు సకాలంలో బెనిఫిట్స్ చెల్లించలేకపోతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. కాకపోతే అన్నీ ఒక సారి కాకపోయినా విడతల వారీగా అయినా చెల్లించాలి కదా రిటైర్ అయిన ఉద్యోగులు వాపోతున్నారు.

437 మంది రిటైర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రిటైర్మెంట్ వయసును మూడేళ్ల క్రితం 58 నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. ఆ గడువు ఈ ఏడాది మార్చితో ముగిసింది. అప్పటి నుంచి ప్రతీ నెల ఉమ్మడి వరంగల్ జిల్లాలో గరిష్ఠంగా 60 నుంచి 70 మంది వరకు రిటైర్ అవుతూవస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు, పంచాయతీరాజ్ ఉద్యోగులున్నారు. సాధారణంగా రిటైర్ అయిన ఉద్యోగులు పనిచేసిన కాలంలో జమ చేసుకున్న జీపీఎఫ్‌తో పాటు ఇతర ప్రయోజనాలు అన్నింటిని కలిపి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం అందజేస్తుంది. ఉద్యోగి రిటైర్‌మెంట్ గడువు సమీపిస్తున్న సమయంలో వారికి సంబంధించిన అన్ని వివరాలను సేకరించి వాటి ఆధారంగా రిటైర్‌మెంట్ తర్వాత వారం పది రోజులు, గరిష్ఠంగా నెల రోజుల వ్యవధిలో అన్ని ప్రయోజనాలను అందచేస్తూ వచ్చేది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రిటైర్‌మెంట్ అయిన ఉద్యోగులకు ఏడు నెలలు గడిచినా బెనిఫిట్స్ మంజూరు చేయడం లేదు. దీంతో వారు, వారి కుటుంబాల అవస్థలు పడుతున్నారు. రిటైర్ అయ్యాక వచ్చే మొత్తాన్ని లెక్కలేసుకొని పిల్లల వివాహాలు, ఇంటి నిర్మాణం, తదితర అవసరాల కోసం ప్రణాళికలు రూపొందించుకున్న వారు సొమ్ము చేతికి అందుతుందన్న భరోసాతో అప్పులు చేసి కార్యాలను గట్టెక్కించుకున్నవారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

ఉమ్మడి జిల్లాలో గత ఆరునెలల్లో పదవీవిరమణ పొందినవారి సంఖ్య
హనుమకొండ : 110
వరంగల్ : 90
జనగామ : 75
మహబూబాబాద్ : 80
ములుగు : 40
జయశంకర్ భూపాలపల్లి : 42
మొత్తం : 437

సంబంధిత శాఖలకు ఫైళ్లు వెళ్తున్నా..

పదవీ విరమణ చేసిన ఉద్యోగికి సంబంధించిన అన్ని రకాల బెనిఫిట్స్‌పై ఆయా శాఖలు ఫైళ్లు తయారు చేసి ఆర్థిక శాఖకు పంపుతాయి. అక్కడ ఒకే చేస్తే ట్రెజరీ నుంచి సంబంధిత రిటైర్డ్ ఉద్యోగి బ్యాంకు అకౌంట్‌లో సొమ్ము జమ అవుతుంది. ఆయా శాఖలు రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఫైళ్లు సకాలంలో పంపిస్తున్నా వాటిని ఫైనాన్స్ డిపార్టుమెంట్ క్లియర్ చేయడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. దీంతో రిటైర్డ్ ఉద్యోగులు ట్రెజరీలు, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ చుట్టూ కాళ్లరిగేలా తిరుతున్నారు. ఫైనాన్స్ నుంచి అప్రూవల్ ఇస్తే ఖాతాల్లో డబ్బులు వేస్తామని ట్రెజరీ వాళ్లు, సర్కార్ ఫండ్స్ ఇస్తే అప్రూవ్ ఇస్తామని ఫైనాన్స్ వాళ్లు చెప్పి తిప్పి పంపుతున్నారు. రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షన్ ఒక్కటే మంజూరు చేయమని మాత్రమే ఆదేశాలు వచ్చాయనీ, మిగతా బెనిఫిట్స్ విషయంలో తమకు ఎలాంటి మార్గదర్శకాలు రాలేదని ట్రెజరీ అధికారులు చెబుతున్నారు.

వడ్డీ నష్టం.. అదే భారం..

విరమణ చెందిన ఉద్యోగికి గ్రాచ్యుటీ, వేతనం నుంచి ప్రతి నెలా ప్రభుత్వం వద్ద పొదుపు చేసుకున్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్, గ్రూప్ ఇన్సూరెన్స్, కమ్యూటేషన్, సరెండర్ లీవులు తదితర రూపేణా ఇవ్వాల్సి ప్రయోజనాల సొమ్ము ఏక మొత్తంలో విరమణ చెందిన ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. ఎంత చిన్న ప్రభుత్వ ఉద్యోగికి అయినా కనీసం రూ.35 లక్షల నుంచి రూ.70లక్షల వరకు పెన్షన్ బెనిఫిట్స్ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తుంది. వీటిని చెల్లించడంలో ఆలసమైనా వడ్డీ ఏమైనా ఇస్తుందా అంటే అలాంటిదేమి లేదు. విరమణ పొందిన ఉద్యోగి ఆరు నెలల కాలానికి తన బెనిఫిట్స్‌కు సంబంధించి ఒక రకంగా బ్యాంకు వడ్డీ చొప్పున లెక్క గట్టినా రూ.3లక్షల నుంచి రూ.5లక్షల వరకు నష్టపోయినట్టే. ఈ ఏడు నెలల కాలంలో విరమణ చెందిన అధికారులు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ రకాల చెల్లింపులు, బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక కొందరు బయట తెచ్చిన అప్పులకు వడ్డీ భారం పెరుగుతోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రిటైర్ అయిన ఉద్యోగులతో పాటు సర్వీసు పూర్తవబోతున్న ఏ ఇద్దరు, ముగ్గురు ఉద్యోగులు కలిసినా ఇదే చర్చ జరుగుతోంది. చేసిన అప్పులు ఓ వైపు.. వాటికి పెరిగిపోతున్న వడ్డీలు మరో వైపు తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ప్రభుత్వం వ్యవహార శైలి చూస్తే ఇబ్బందికరంగా ఉందని, ఇలాంటి పరిస్థితి కొనసాగితే వృద్ధాప్యంలో ఎలా బతకాలి? అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రయోజనాల కోసం అందని పలువురు పెన్షనర్లు సంఘాల నేతలను ఆశ్రయిస్తున్నారు. ప్రయోజనాలు త్వరగా వచ్చేలా చూడాలని కోరుతున్నారు. ఈ పరిణామాలతో పదవీ విరమణ పొందడానికి సిద్ధంగా ఉన్న ఉద్యోగుల్లోనూ ఆందోళన నెలకొంటున్నది.

ఫీజులు చెల్లించకపోతే ప్రైవేట్ కళాశాలలను బంద్ చేస్తాం

రిజిస్ట్రార్, కలెక్టర్‌కు ప్రైవేట్ యాజమాన్యాల నోటీసులు



రిజిస్ట్రార్‌కు నోటీస్ ఇస్తున్న ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల బాధ్యులు

కేయూ క్యాంపస్, అక్టోబరు 7 : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బంద్ పాటిస్తూ పోరు బాటకు సిద్ధమైయ్యారు. ఈ మేరకు సోమవారం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని వర్సిటీ రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్యకు, సత్య శారదలకు వేర్వేరుగా అందచేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కళాశాల యాజమాన్యాల నేతలు మాట్లాడుతూ.. గత 3ఏళ్ళ నుంచి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీ యింబర్స్‌మెంట్ ఉపకార వేతాలను విడుదల చేయకపోవడంతో కళాశాల అధ్యా పకుల వేతనాలు, కళాశాల నిర్వహణ, అద్దెల చెల్లింపులకు ఇబ్బందిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయంలో గతంలో సీఎం రేవంత్‌రెడ్డికి, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు ఇతర ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళినట్లు వివరించారు. అయినా ప్రైవేట్ కళాశాల పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు ఉపకార వేతనాల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ధ్వజమెత్తారు. తమ ఫీజులు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1200 ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలను దసరా పర్వదినం తర్వాత మూకుమ్మడిగా మూసి వేసి నిరసన చేపట్టనున్నట్లు టీపీడీఎంఏ (తెలంగాణ ప్రైవేటు డిగ్రీ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) సంఘం నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ పీఎంఏ (ప్రైవేట్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) బాధ్యులు వేణుమాధవ్, గోలి వెంకట్, టీపీడీఎంఏ సభ్యులు జే.శ్రీధర్‌రావు, రవీందర్, విద్యాసాగర్, కృష్ణమోహన్, సదానందంతో పాటు అన్ని కళాశాల యాజమాన్యాల బాధ్యులు పాల్గొన్నారు.

అట్టహాసంగా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ప్రారంభం

పోటీలను ప్రారంభించిన స్పోర్ట్స్ ఓఎస్‌డీ రవీందర్ రెడ్డి

కొత్తక్రీడా పాలసీ తెచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని వెల్లడి



స్పోర్ట్స్ ఓఎస్‌డీ రవీందర్ రెడ్డి సన్మానిస్తున్న అథ్లెటిక్స్ అసొసియేషన్ సభ్యులు

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబరు 7 : హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ సింథటిక్ ట్రాక్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. సీఎం పేషి స్పోర్ట్స్ ఓఎస్‌డీ రవీందర్‌రెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు. తొలుత క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త స్పోర్ట్స్ పాలసీ తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని వెల్లడించారు. వివిధ క్రీడల్లో ప్రతిభ ఉన్న గ్రామీణస్థాయి యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దాలన్నది సీఎం సంకల్పమని స్పష్టం చేశారు. లక్ష్యానికి అనుగుణంగా అత్యుత్తమ విధానాలను క్రీడాపాలసీలో పొందుపరిచేలా చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాలు ఇప్పటికే నిర్వహించామన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అనుసరించాల్సిన విధానాన్ని స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సలహాలు, సూచనలు చేయడం జరిగిందన్నారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.సారంగపాణి మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో 33 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. అండర్-14, 16, 18, 20 బాలబాలికల వివిధ విభాగాలలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇక్కడ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అథ్లెట్‌లను ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు ఒడిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గత నెల సెప్టెంబర్‌లో చెన్నయ్‌లో నిర్వహించిన సౌత్ ఏషియన్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని 800 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించిన బి. వినోద్‌కుమార్‌ను, 3వేల పరుగు పందెంలో ప్రతిభ కనబర్చి రజత పతకం సాధించిన మరో క్రీడాకారుడు మోహిత్‌చౌదరిని అథ్లెటిక్స్ అసోసియేషన్ పక్షాన ఒక్కో క్రీడాకారుడికి రూ. 15వేల చొప్పున అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డీవైఎస్‌వో జి. అశోక్‌కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావు, సభ్యులు పగడాల వెంకటేశ్వర్లు, మురళీధర్, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, టెక్నికల్ అఫీషియల్స్, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



100మీటర్ల పరుగు పందెంలో పోటీ పడుతున్న క్రీడాకారులు

ఉత్సాహంగా తొలిరోజు పోటీలు

తొలిరోజు పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో క్రీడాకారులు చిరుతల్లా పరుగుతీస్తూ నువ్వా నేనా అన్నట్లుగా తలపడ్డారు. ఏబీసీ ట్రైయాథ్లిన్, 60, 600 మీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో హ్యామర్ త్రో పోటీల్లో సుమారు 1000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

అండర్-16 బాలుర జావెలిన్ విభాగంలో..

ఎన్. శ్రీకాంత్ (మెదక్) ప్రథమ స్థానం, ఆర్. వంశీ (ఆసిఫాబాద్) ద్వితీయ స్థానం, పి. సతీష్‌కుమార్ (అదిలాబాద్) తృతీయ స్థానంలో నిలిచారు.

అండర్-16 బాలుర లాంగ్ జంప్ విభాగంలో....

జి. రాజేష్ (రంగారెడ్డి) ప్రథమ స్థానం, కె. ఉదయ్‌కిరణ్ (రంగారెడ్డి) ద్వితీయ స్థానం, కె. ఆనంద్ (కామారెడ్డి) తృతీయస్థానం.

అండర్ -18 బాలికల షాట్‌పుట్ విభాగంలో ..

కె. రాజరాజేశ్వరి (నాగర్ కర్నూల్) ప్రథమ స్థానం, జి. శ్రీరెడ్డి (రంగారెడ్డి) ద్వితీయస్థానం, ఎం.అక్షయ సింధూ (నల్గొండ) తృతీయ స్థానం .

అండర్ -18 బాలికల 1000 మీటర్లు పరుగుపందెం..

ఎ. అఖిల (నల్గొండ) ప్రథమస్థానం, కె. స్వప్న (నాగర్ కర్నూల్) ద్వితీయస్థానం, గౌనిప్రియా (రంగారెడ్డి) తృతీయస్థానం.

అండర్ -18 బాలుర డిస్కర్స్ త్రో ..

జి. సునిత్‌కుమార్ (జనగాం) ప్రథమ స్థానం, పి. గౌతం (కామారెడ్డి) ద్వితీయ స్థానం, జి. వరుణ్‌గౌడ్ (నిర్మల్) ద్వితీయ స్థానం.

అండర్ -18 బాలుర హై జంప్‌లో..

జి. సిద్ది వినయ్ (భద్రాద్రి కొత్తగూడెం) ప్రథమ, పి. వెంకటేశ్వర్‌రావు (భద్రాద్రి కొత్తగూడెం) ద్వితీయ స్థానం, బి.విష్ణు (మంచిర్యాల) తృతీయ స్థానం .

అండర్ -18 బాలుర 5000 మీటర్ల రేస్ వాక్‌లో ..

ఎండ్ల సాయిచరణ్‌రెడ్డి (నిజామాబాద్)ప్రథమ స్థానం, ఎ. జశ్వంత్ (ఆదిలాబాద్)ద్వితీయస్థానం, చంద్ర సిద్ధార్థ (ఆదిలాబాద్) తృతీయస్థానం.

అండర్ -20 బాలుర 800 మీటర్ల పరుగు పందెంలో..

ఎం. ఈశ్వర్ (కామారెడ్డి) ప్రథమ స్థానం, గోపీచంద్ (ఖమ్మం) ద్వితీయ స్థానం, ఎం. అకిల్ (భద్రాద్రి కొత్తగూడెం) తృతీయ స్థానం.

అండర్ -20 బాలుర షాట్‌పుట్‌లో..

ఎ. సాయికిరణ్ (టీఎఏ వికారాబాద్) , ప్రథమ స్థానం, వైదిత్‌రెడ్డి (హైదరాబాద్) ద్వితీయ స్థానం, ఎస్‌కే అల్తాఫ్ (ఖమ్మం) తృతీయ స్థానం.

అండర్ -20 బాలుర డిసికర్స్‌త్రోలో..

ఎస్. విదిత్‌రెడ్డి (హైదరాబాద్) ప్రథమ, కె.స్వామి (కరీంనగర్) ద్వితీయ, రాహుల్ (హైదరాబాద్) తృతీయ స్థానంలో నిలిచారు.

కాజీపేట మీదుగా బీదర్-నాగ్‌పూర్ స్పెషల్ రైలు

కాజీపేట, అక్టోబరు 7 : దసరా, దీపావళి పండగల రద్దీ దృష్ట్యా కాజీపేట మీదుగా నాగ్‌పూర్ వైపు స్పెషల్ రైలు నడపడానికి రైల్వే అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. (07023) బీదర్-నాగ్‌పూర్ మధ్య నడిచే ఈ స్పెషల్ రైలు బీదర్‌లో ఈ నెల 11న, 18. 45 నిమిషాలకు బయలు దేరి తరువాత రోజు నాగ్‌పూర్‌కు 12. 00 చేరుకుంటుంది. (07024) నాగ్‌పూర్ - బీదర్ స్పెషల్ నాగ్‌పూర్‌లో ఈ నెల 13న 20. 10నిమిషాలకు బయలు దేరి తరువాతి రోజు 11.00 బీదర్‌కు చేరుకుంటుంది. ఈ రైలు నిజామాబాద్, మర్పెల్లి, వికారాబాద్, లింగంపల్లి, సికింద్రాబాద్, కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, చంద్రాపూర్ రైల్వే స్టేషన్‌లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించారు.

సినీ గేయ రచయిత కందికొండ విగ్రహావిష్కరణ



కందికొండ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట టౌన్, అక్టోబరు 7 : నర్సంపేట మండలం నాగుర్లపల్లి గ్రామానికి చెందిన సినీ గేయ రచయిత కందికొండ యాదగిరి విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన కందికొండ సాంబయ్య-కొంరమ్మ దంపతులకు 1973, అక్టోబరు 13న యాదగిరి జన్మించారు. తన ఇంటి పేరునే కలం పేరుగా మార్చుకొని 1300 కు పైగా సినీ, ప్రైవేట్ ఆల్బమ్స్, జానపద గేయాలు రచించారు. క్యాన్సర్ వ్యాధితో 2022, మార్చి 12న హైదరాబాద్‌లో కందికొండ మృతి చెందాడు. నాగుర్లపల్లె గ్రామంలోని యాదగిరి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాము, కప్ప.. బతుకు పోరాటం!

ఈ చిత్రాలు చూశారా.. ఓ నీటి పాము ఓ కప్పను మింగేందుకు ప్రయత్నించింది. కానీ తనను తాను కాపాడుకునేందుకు ఆ కప్ప తీవ్రంగా ప్రతిఘటించింది. అదే సమయంలో నోటికాడికొచ్చిన ఆహారాన్ని వదులుకోకూడదన్నట్టుగా ఆ పాము కప్పను నోటితో పట్టుకుంది. ఇలా ఆ పాము, కప్ప మధ్య జరిగిన 'బతుకు పోరాటం'లో చివరకు ఆ కప్ప పాము చెర నుంచి బయటపడి అక్కడి నుంచి జారుకుంది. ఆ పాము కూడా ఉసూరుమంటూ అక్కడి నుంచి వెనుదిరిగింది. వరంగల్ జిల్లా గీసుగొండ కంఠమహేశ్వర స్వామి దేవాలయం సమీపంలో సోమవారం ఈ దృశ్యాలు కనిపించాయి.

ఫొటోలు : 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటో గ్రాఫర్, హనుమకొండ




కప్పను నోటకరుచుకున్న పాము, తప్పించుకు పోతున్న కప్ప

విద్యుత్ సమస్యలు ఉంటే ఫోన్ చేయండి

కేసముద్రం, అక్టోబరు 7: కేసముద్రం మండల పరిధిలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలు ఉంటే సబ్‌స్టేషన్ 9491075114 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకోవాలని ఏఈడీ మచ్చ ఐలయ్య తెలిపారు. స్థానిక సబ్ స్టేషన్ వద్ద సోమవారం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు రూ.938లకే మీటరు అందించే పథకాన్ని ఈనెల 31వరకు పొడిగించినట్లు తెలిపారు. మీటర్లు లేని వారు మీటరు తీసుకొని గృహజ్యోతిలో ఉచిత విద్యుత్‌కు అర్హత పొందవచ్చని సూచించారు.

ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమిపూజ

నెల్లికుదురు, అక్టోబరు 7: మండల కేంద్రంలో మాలమహానాడు ఆధ్వర్యంలో శ్రీముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ హాజరై పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్, కారం ప్రశాంత్, మాజీ సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, పులి రామచంద్రు, వరిపెల్లి ఉప్పలయ్య, ఆదిరెడ్డి, అప్పిరెడ్డి, బక్కిరెడ్డి, బానాల సంజీవ, పత్తి దర్గయ్య బొటుమంచి భిక్షపతి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి

▸▸ సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య



బలపాలలో దర్గయ్య సంస్మరణ సభలో మాట్లాడుతున్న జి.నాగయ్య

కురవి, అక్టోబరు 7: అమరుల ఆశయ సాధనకు ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. కురవి మండలం బలపాలలో మాజీ సర్పంచ్, సీపీఎం నాయకులు పిట్టల దర్గయ్య సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. పిట్టల దర్గయ్య గ్రామ సర్పంచ్‌గా, సీపీఎం నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడారని పేర్కొన్నారు. దర్గయ్య జీవితాన్ని నేటితరం కమ్యూనిస్టులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తొలుత దర్గయ్య స్మారక స్థూపాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.రాములు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, నాయకులు ఆకుల రాజు, శెట్టి వెంకన్న, అల్వాల వీరయ్య, మలేడి కోటయ్య, బొమ్మన అశోక్, యు.శ్రీనివాస్, నల్లపు సుధాకర్, పిట్టల వెంకన్న, ఎస్‌కె.మల్సూర్, మల్లయ్య, కిషన్ పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 7: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గునిగంటి రాజన్న డిమాండ్ చేశారు. మహబూబాబాద్ మండలం కంబాలపల్లి, దుబ్బతండాలో సోమవారం గ్రామసభలు నిర్వహించారు. ఆయా సభల్లో ఆయన మాట్లాడుతూ... మహాలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు రూ.2500 ఇవ్వాలన్నారు. కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఆయా సభల్లో పద్మక్క, దారావత్ బాలు, కుర్ర మహేష్, దుడ్డెల రామ్మూర్తి, రవీందర్, వినోద్,ఎర్రయ్య, రమేష్,శారద, వెంకన్న,వెంకట్, రాములు, శంకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్

డోర్నకల్, అక్టోబరు 7: త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఉపాధ్యాయులు తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ అన్నారు. డోర్నకల్ జడ్పీ హైస్కూల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఓటర్ల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ... ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల కోసం ఓటరు నమోదు షెడ్యూల్‌ను విడుదల చేయడం జరిగిందన్నారు. నవంబరు 6 నుంచి కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని, 23న తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. డిసెంబరు 9 వరకు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, 30న ఓటర్ల జాబితాను ప్రకటిస్తారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జనవరి లేదా ఫిబ్రవరిలో జరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. సమావేశంలో కాసుమారెడ్డి, దేవేందర్‌రెడ్డి, రంగారెడ్డి, రాములు, సాహెబ్ అలీ, సోమనబోయిన శ్రీనివాస్, మాధవరావు, అమీన్, వెంకన్న, రామకృష్ణ అమీన, సీతారామారావు, సీతారాములు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

దంతాలపల్లి, అక్టోబరు 7: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్‌రావుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఊడుగుల పెద్దలింగన్న మాట్లాడుతూ షరతులు లేకుండా రైతులకు రుణమాఫీతో పాటు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, వల్లపు సాయిలు, సంపత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బంద్ అయిన ఆధార్ కేంద్రాలు

▸▸ పోస్టాఫీసు, బీఎస్ఎన్ఎల్‌లో నిలిచిన ఆధార్ సేవలు ▸▸ తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కేసముద్రం, అక్టోబరు 7: కేసముద్రం మండల కేంద్రంలోని రెండు ఆధార్ సేవా కేంద్రాలు బంద్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం, పోస్టాఫీసు, బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయాల్లో ఆధార్ నమోదు కేంద్రాలున్నాయి. ఆయా కేంద్రాల్లో కొత్తగా ఆధార్ నమోదు, పేరు, పుట్టిన తేదీ, చిరునామా మార్పు, మొబైల్ నెంబరు లింక్ చేయడం, బయోమెట్రిక్, ఆధార్ అప్‌డేట్ సేవలను అందిస్తున్నారు. అయితే పోస్టాఫీసులోని ఆధార్ నమోదు కేంద్రంలో రెండు నెలల క్రితం సేవలు నిలిచిపోయాయి. సదరు ఆధార్ కేంద్రాన్ని నిర్వాహకులు తమ కాంట్రాక్టు పూర్తికావడంతో నిలిపివేసినట్లు పోస్టాఫీసు అధికారులు తెలిపారు. మరోవైపు బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లో ఉన్న ఆధార్ కేంద్రం నెల రోజులుగా తెరవడం లేదు. కంప్యూటర్ మరమ్మతుల కారణంగా తీయడం లేదని అక్కడున్న వారు తెలిపారు. గతంలోను ఈ కేంద్రం



కేసముద్రం పోస్టాఫీసులో మూతపడిన ఆధార్ కేంద్రం

వారంలో ఒకటి, రెండు రోజులే తెరిచి ఉంచి మిగతా రోజుల్లో తరచూ బంద్ చేసి ఉండడంతో ప్రజలు విసుగెత్తిపోయారు. కొద్దినెలల క్రితం పోస్టాఫీసు, బీఎస్ఎన్ఎల్ కేంద్రాల్లో ఆధార్ సేవలు ఇస్తున్నట్లు అట్టహాసంగా అధికారులు ప్రారంభించారు. ప్రజలు పోస్టాఫీసు, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వద్దకు వెళ్లి ఆ కేంద్రాలు పనిచేయక పోవడంతో ఉసురుమంటూ వెను



కేసముద్రంలో మూసి ఉన్న బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఆధార్ నమోదు కేంద్రం

దిరిగి వెళుతున్నారు. దీంతో ఆధార్ సేవల కోసం కిలోమీటరు దూరంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయానికి వ్యయ ప్రయాసలతో వెళ్లాల్సివస్తోంది. ఇప్పటికైనాఅధికారులు స్పందించి పోస్టాఫీసు, బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయాల్లోని ఆధార్ కేంద్రాలను తిరిగి ప్రారంభించి ప్రజలకు సేవలందించేలా చర్యలుతీసుకోవాలనిపలువురు కోరుతున్నారు.

వెండి హారతి, గంట బహూకరణ

కురవి, అక్టోబరు 7: కురవి శ్రీ వీరభద్రస్వామి దేవాలయానికి మహబూబాబాద్‌కు చెందిన గోన శ్యాంరావు-సునీత దంపతులు వెండి హారతి, గంటను బహూకరించారు. తమ కుమారుడు సాకేత్‌రావు జ్ఞాపకార్థం అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి శ్రీనివాసరావు, మాధవి, వినోద, గుమ్మడి తిలక్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫ్లై బాల్‌లో విద్యార్థుల ప్రతిభ

కేసముద్రం, అక్టోబరు 7: హనుమకొండ జిల్లా పెంబర్తిలో ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు రాష్ట్ర ఫ్లైబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఫ్లైబాల్ పోటీల్లో కేసముద్రం విలేజి శ్రీవివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు ప్రథమ, తృతీయ స్థానాలు సాధించినట్లు కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. రాష్ట్ర బాలుర జట్టు తరపున జి.ఆదర్శ్, పి.అయ్యప్ప, ఎస్.యశ్వంత్, ఎం.అజయ్ పాల్గొని ప్రథమ స్థానం, బాలికల జట్టులో జి.మంజుల, జి.ఐశ్వర్య, వి.సింధు, జె.రాజేశ్వరి పాల్గొని తృతీయ స్థానం సాధించినట్లు చెప్పారు. సోమవారం విద్యార్థులను, పీఈటీ డెక్క లక్ష్మణ్‌ను కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్ చిర్ర నరేష్ అభినందించారు.

శతాధిక వృద్ధురాలి మృతి



గోవిందమ్మ (ఫైల్)

కేసముద్రం, అక్టోబరు 7: ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కనికిచర్ల గోవిందమ్మ(101) అనే శతాధిక వృద్ధురాలు అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ విషయాన్ని ఆమె కుమారుడు హనుమంతరావు తెలిపారు.

మహిళ మెడలోని పుస్తెలతాడు అపహరణ

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 7: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీలో సోమవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి మహిళ మేడలో నుంచి నాలుగున్నర తులాల పుస్తెలతాడును అపహరించుకుపోయాడు. బాధితురాలు మంగళంపల్లి సోమలక్ష్మి తెలిపిన ప్రకారం... కృష్ణకాలనీకి చెందిన సోమలక్ష్మి ఇంటి ముందు మన వడిని ఆడిస్తుండగా బైక్‌పై వచ్చిన ఓ గుర్తుతెలియని వ్యక్తి తన మెడలో ఉన్న సుమారు రూ.3 లక్షల విలువైన నాలుగున్నర తులాల బంగారు పుస్తెలతాడును లాక్కుని వెళ్లిపోయినట్లు చెప్పారు. ఈ విషయపై టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు చెప్పారు.

రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

మరిపెడ, అక్టోబరు 7: రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మరిపెడ వ్యవసాయ డివిజన్ ఏడీఏ విజయ్‌చందర్ హెచ్చరించారు. సోమవారం మరిపెడ మున్సిపల్‌లోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ షాపులను స్థానిక ఏవో వీరాసింగ్‌తో కలిసి తనిఖీ చేశారు. సరైన సర్టిఫికెట్లు చూపని డీలర్ల స్టాక్ నిలిపివేశారు.

ఎరువుల విక్రయ రసీదు తప్పనిసరిగా ఇవ్వాలి

దంతాలపల్లి, అక్టోబరు 7: ఎరువుల విక్రయంలో ఫర్టిలైజర్ షాపుల యాజమాన్యం రైతులకు రసీదు ఇవ్వాలని ప్రత్యేక తనిఖీ బృందం సభ్యులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీ చేశారు. ఖరీఫ్ సాగులో రైతులకు విక్రయించిన సీడ్స్, ఎరువులు, పెస్టిసైడ్స్ వివరాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఏవోలు భాస్కర్, వినయ్, శ్రీదేవి, స్వామి, ఏఈవోలు దీక్షిత్, శిరీష, ఉదయ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

▸▸ సీపీఎం పట్టణ కార్యదర్శి సీతారాంనాయక్

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 7: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలుచేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని శిఖార్‌ఖానగడ్డ సీపీఎం మహాసభను సోమవారం తోట యాకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాంనాయక్ మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్నదని విమర్శించారు. తొలుత సీనియర్ నాయకుడు రమేష్ సీపీఎం జెండాను ఎగుర వేయగా, కార్యదర్శి నివేదికను తోట శ్రీనివాస్ ప్రవేశపెట్టారు. అనంతరం శాఖ నూతన కార్యదర్శిగా తోట యాకయ్యను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కుమ్మరికుంట్ల నాగన్న, తోట రమేష్, అంజయ్య, సుధాకర్, వెంకటేష్, రవి, అన్వేష్, రాము, దేవేందర్ పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

▸▸ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు టీఎస్‌టీటీఎఫ్ వినతి



ఎమ్మెల్యే మురళీనాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీఎస్‌టీటీఎఫ్ నాయకులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 7 : పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల డీఏలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ గిరిజన టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్‌టీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఎం.భద్రునాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్‌కు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భద్రునాయక్ మాట్లాడుతూ... దసరా పర్వదినాన్ని దృష్టిలో పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో రవీందర్ రావు, కిరణ్‌సింగ్, మల్సూర్, మురళి, మోహన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు

తొర్రూరు రూరల్, అక్టోబరు 7: మండలంలోని మడిపల్లి గ్రామ శివారులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు గాయపడింది. స్థానికులు కథనం ప్రకారం... చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు సాయమ్మ తన మనుమడు మహేందర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై నెల్లికుదురు వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయమ్మ కాలు విరిగింది. 108 సిబ్బంది రమేష్, ఉదయ్ ప్రథమ చికిత్స చేసి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

సీపీఐ సీనియర్ నేత సత్తయ్య మృతి

కురవి, అక్టోబరు 7: కురవి మండలం బలపాలకు చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు నెల్లూరు సత్తయ్య సోమవారం మృతి చెందారు. సత్తయ్య కుమారుడు నెల్లూరు నాగేశ్వర్‌రావు సీపీఐ జిల్లా నాయకుడిగా కొనసాగుతున్నారు. సత్తయ్య భౌతికకాయాన్ని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డితో పాటు మాజీ ఎంపీపీ బజ్జూరి ఉమ పిచ్చిరెడ్డి, గుగులోతు రవినాయక్, కర్నం రాజన్న, ముండ్ల రమేష్, బుర్ర సమ్మయ్య, వీరగోని రవి, బస్వ కొమురయ్యలు సందర్శించి నివాళులర్పించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

▸▸ మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్‌నాయక్

గూడూరు, అక్టోబరు 7: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. గూడూరులో రమేష్‌నాయక్ జన్మదిన కేక్‌ను కట్ చేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన్ను కార్యకర్తలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ... పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తుందన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందన్నారు. మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ప్రభుత్వ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ కృషి చేస్తున్నారని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ రమేష్‌నాయక్

పార్టీ కార్యకర్తలు, నాయకులను కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు ఎండి.యాకూబ్‌పాషా, వెంకన్న, కుమారస్వామి, మండల మల్లేష్, ఇనుముల శ్రీనివాస్, రహీం, లక్ష్మణ్, శివ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మంత్రి సీతక్క పరామర్శ

మహబూబాబాద్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ పట్టణంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్ కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పరామర్శించారు. ఉదయ్‌చందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... నాకు అత్యంత ఆప్తులైన ఉదయ్‌చందర్ చనిపోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, కేసముద్రం మార్కెట్ చైర్మన్ ఘంట సంజీవరెడ్డి, ఎమ్డీ.హరుణ్, ఖలీల్ పాషా, ఎడ్ల రమేష్, బానోత్ ప్రసాద్, అరెందుల వెంకటేశ్వర్లు, యాకూబ్ పాల్గొన్నారు.

- మరిపెడ రూరల్: మండలంలోని పురుషోత్తమాయగూడెంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నరేష్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులైన అనిరుధ్‌రెడ్డి, అభినవ్‌రెడ్డిలను పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు అంబరీష, మెంచు అశోక్‌కుమార్, పి.రాంలాల్, కాలం రవీందర్‌రెడ్డి, గుండగాని సుందర్‌గౌడ్, బాబుగౌడ్, మురళీధర్‌రెడ్డి, పాశం నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.
- కొత్తగూడ: మండలంలోని గోపాలపురంలో సోమవారం తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్‌ను మంత్రి సీతక్క పరామర్శించారు. ఉపేందర్ తల్లి సమ్మక్క ఇటీవల మృతి చెందగా దశదినకర్మకు సీతక్క, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు సూర్య హాజరయ్యారు. సమ్మక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్‌సింగ్, జిల్లా నాయకుడు లావణ్య వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, ఏఎంసీ డైరెక్టర్ బొల్లు రమేష్, నాయకులు పాల్గొన్నారు.



మహబూబాబాద్‌లో కాంగ్రెస్ నేత ఉదయ్‌చందర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క, నాయకులు

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడిని ఖండించాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 7: పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడిని ఖండించాలని వామపక్ష పార్టీల నేతలు బి.అజయ్‌సారథిరెడ్డి, హెచ్.లింగన్న, సమ్మెట రాజమౌళి, గుజ్జు దేవేందర్, జగ్గన్న డిమాండ్ చేశారు. మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడిని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం నుంచి దాడులు చేస్తుండడంతో లక్షలాది మంది చిన్నారులు, మహిళలు, విద్యార్థులు మరణించారని పేర్కొన్నారు. ప్రపంచ శాంతి కోసం అన్ని దేశాలు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, సామ పాపయ్య, బిల్లకంటి సూర్యం, శివ్వారపు శ్రీధర్, బానోత్ వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, పర్వత కోటేశ్, జబ్బార్, రమేష్, రవీందర్, కల్పన, అశ్విని, శ్రీజ, భిక్షం, నాగార్జున, శ్యాంప్రసాద్, మల్లయ్య, మునిత పాల్గొన్నారు.

బతుకమ్మను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలి

గార్ల, అక్టోబరు 7: మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఎంపీడీవో మంగమ్మ అన్నారు. గార్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బతుకమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆడపడుచులు ఆత్మగౌరవం పెంపొందే విధంగా చీరల పంపిణీ జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా 20 గ్రామ పంచాయతీలకు గాను 5,752 చీరలు రాగా, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలకు మాత్రమే చీరలను అందజేస్తున్నామన్నారు. డ్వాక్రా మహిళలందరికి బతుకమ్మ చీరలు అందేవిధంగా చూడాలన్నారు. చీరలు రాని మహిళలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జర్పుల సుధాకర్, ఏపీఎం నరేందర్‌కుమార్, ఎస్సై జీనత్‌కుమార్, ఆర్ఐ రామకృష్ణ, కార్యదర్శి కిషన్, సీసీలు లక్పతి, వీవోఏలు కల్పన, సరోజిని, చంద్రకళ, రమ, శోభ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఏ రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలి

తొర్రూరు, అక్టోబరు 7: ఇటీవల మృతి చెందిన ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో నర్సింగరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ శివారులో రోడ్డుపై మునిసిపల్ సిబ్బంది చెత్త వేయడంతో పాత పరుపు ఎఫ్ఏ రమేష్ బైక్‌కు తట్టుకుని కింద పడిపోయాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందాడని ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మునిసిపల్ అధికారులు రమేష్ కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ఏగా విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన రమేష్ భార్యకు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని, వారికి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మార్క సాంబయ్య కె.యాకయ్య, జితేందర్ రెడ్డి, నజీర్, శ్రీనివాస్, నరేష్, సోమన్న తదితరులు ఉన్నారు.

దసరా వేడుకలకు స్థల పరిశీలన

▸▸ ఓట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

తొర్రూరు, అక్టోబరు 7: దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఓట్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, టీపీసీసీ మాజీ సభ్యుడు కె.నిరంజన్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని యతి రాజారావు పార్క్ ఆవరణలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించే సంకేతాన్ని దసరా పండుగ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి సహకారంతో రావణవధ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి రెడ్డి, పెదగాని సోమయ్య, నాగిరెడ్డి, సోమరాజశేఖర్, కిషన్ యాదవ్, బిజ్జాల అనిల్, దొంగరి శంకర్, శ్రావణ్, కృపాకర్ రాజు, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నరసింహానందపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 7: ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన నరసింహానందపై చర్యలు తీసుకోవాలని ముస్లిం సంఘాల నేతలు ఇక్బాల్, సయీద్ అహ్మద్ రిజ్వీ, మౌలానా సయీద్ ముఫ్తీ ఆలంగీర్, హఫీజ్ మహమ్మద్ అబ్దుల్ హమీద్ సాహెబ్, మైనారిటీ కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ ఖలీల్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ముస్లిం సంఘాల నేతలు మాట్లాడుతూ... దైవ ప్రవక్త గౌరవాన్ని బహిరంగంగా అవమానించిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన స్వామి నరసింహానందపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా ముస్లిం మతపెద్దలు ఆయా పోలీస్‌స్టేషన్‌లలో నరసింహానందపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.



ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం సంఘాల నేతలు

బైక్ అదుపు తప్పి ఒకరికి తీవ్ర గాయాలు

కేసముద్రం, అక్టోబరు 7: మండలంలోని ఉప్పరపల్లి-కేసముద్రం గ్రామాల మధ్య సోమవారం బైక్ అదుపు తప్పి కింద పడడంతో కేసముద్రం విలేజికి చెందిన సంజీవ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గూడూరు నుంచి కేసముద్రం వైపునకు వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అతన్ని 108 వాహనంలో మహబూబాబాద్‌కు అక్కడి నుంచి వరంగల్‌కు తరలించారు.

భక్తమార్కండేయ ఆలయ కమిటీ ఎన్నిక



ఆలయ చైర్మన్‌గా ఎన్నికైన వీరన్నను సన్మానిస్తున్న మురళి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు7: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తమార్కండేయ దేవాలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమ్మర్తపు మురళి తెలిపారు. స్థానిక దేవాలయంలో నిర్వహించిన సంఘ సమావేశంలో ఆలయ చైర్మన్‌గా కైరంకొండ వీరన్న, ప్రధాన కార్యదర్శిగా తవుటం శ్రీనివాస్, కోశాధికారిగా వడ్డెపల్లి రాజేంద్రప్రసాద్, గౌరవ అధ్యక్షులుగా కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా ముల్క మురళి, తాటిపాముల రామదాసు, కుడికాల రాజేందర్, కోమాకుల రాజేశ్వర్‌రావు, గుర్రపు రమేష్, ముఖ్య సలహాదారులుగా అనుమాల వెంకటేశ్వర్లు, కస్తూరి మల్లయ్య కోమటి శ్రీనివాస్, బొమ్మ వెంకటేశ్వర్లు, గోసికొండ శేఖర్, న్యాయ సలహాదారులుగా చిలుకమారి వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నారు. అలాగే కార్యనిర్వహణ కార్యదర్శులుగా జంజిరాల రవికుమార్, కస్తూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా కట్ట పుల్లయ్య, వడ్డెపల్లి నర్సయ్య, కుడికాల రమేష్, కల్వకుంట్ల శ్రీనివాస్, కైరంకొండ ప్రభాకర్, కాముని యాకయ్య, సభ్యులుగా యామినిరమేష్, సోమ సహదేవ్, శ్రీరాం గుట్టయ్య, నాగుల రవికుమార్, కస్తూరిరామకృష్ణ, రచ్చ ప్రసాద్‌లను నియమించి ప్రమాణస్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను 12వ వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్దన్ అభినందించారు.

దుర్గాదేవికి 191 రకాల నైవేద్యాలు

బయ్యారం, అక్టోబరు 7: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బయ్యారంలోని రామాలయం వద్ద ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారికి భక్తులు 191 రకాల నైవేద్యాలు సమర్పించారు. గాంధీ సెంటర్ దుర్గాదేవి అమ్మవారికి కూడా భక్తులు 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలోని దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు సోమవారం భక్తులకు శాకంబరీ అవతారంలో దర్శనమిచ్చారు. పూజారి సుదర్శనచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు.



బయ్యారంలో దుర్గాదేవి అమ్మవారికి 191 రకాల నైవేద్యాలు సమర్పించిన భక్తులు

అన్నపూర్ణదేవిగా దుర్గమ్మ తల్లి

మరిపెడ : అన్నపూర్ణదేవిగా దుర్గమ్మ తల్లి సోమవారం భక్తులకు దర్శనం ఇచ్చారు. మరిపెడ మండల పరిషత్ సభావేదికపై ఏర్పాటు చేసిన అమ్మవారిని నిర్వాహకులు అన్నపూర్ణదేవిగా అలంకరించారు. ఆర్ఎస్ ప్లాజా వినాయక మండప నిర్వాహకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రేసు సత్తిరెడ్డి, ఉల్లి శ్రీనివాస్, గర్రెపల్లి జానకి రాములు, వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్, రాంబాబు, సురేశ్ పాల్గొన్నారు.